ఇంతలో మాపరీక్షలయేయి. ఎవరివూళ్ళకు వాళ్ళుపోయాం. మళ్ళీ ఆదెయ్యంగొడవ నాకు తెలియలా.

ఏరా కిష్టిగా. ఇది Povsitie proof అంటావా కాదంటావా. అన్నా.

బాబూ ఊరుకోరా. ఆదెయ్యం మనింటికి రాగలదు అన్నాడు కునుకుతూ సరే పడుకో అన్నా. జరిగిన విషయం నమ్మండి నమ్మకపోండి.

---

## మూడుపంక్తుల ఉత్తరాలికికూడా "ఐడెంటిఫికేషన్" వుండకపోతే ఏలాగు?

దినవహి శేషగిరిరావు.

నేను పందిరమంచంమీద పడుకొని సిగరెట్టు కాలుస్తు యున్నాను. నాప్రక్కనే నాకమల నేను వ్రాసినకథ చూస్తూంది—ముఖభావములు మారును...కొంతకాలమునకు ఆమెముఖమున చిరునగవు తాండవించును......యింతలో బొమముడివైచి క్రీవచూడ్కులనాపై బరపును... అంతలో క్రీగంటితో నన్ను మోహాంబుధిని తేల్ప యత్నించును.

* * *

చదవడం పూర్తయింది. కమలనాకేసితిర్గి కోరచూపులతో "యేమిటీ పిచ్చిపిచ్చివ్రాతలు పడెసిసట్టుగాయుంది" అని వక్కాణించింది. నేను మాడిపోయాను. దాని అర్ధంనాకు బోధపడక రెండునిమిషాలు కొట్టుకున్నాను నాలోనేను... రీపార్టీకి సరియైన దెబ్బదొరకలేదు... నేనువిసుగు నటించుచు "కలం యిద్దు త్వరగా" అన్నాను. కమల" కలంయిస్తానుగాని మీరుయీవిషయాలే గాని యింకోవిషయాన్ని గురించి వ్రాయలేరా? యింట్లోగొడవలన్ని వీధిలోకితెచ్చి మావంటి ఆడవాళ్ళను వీధిలోకి యీడ్చడంతప్ప"అంది కొంచం కోపంకలసిన చిరునవ్వుతో

* * *

యింతలో పోస్టునుండి ఒకఉత్తరంపట్టుకొని యిచ్చాడు మా Peon మంచంమీదే పడుకొని చదవడం ప్రారంభించెను... చివరకు నిర్ఘాంతపోయాను. మా ఆవిడ" ఆదేమిటండీ ! అలా ఉన్నారు. కాకినాడలో మాతమ్ముడు నాన్న అమ్మ చెల్లెలు, అక్క కులాసాగా ఉన్నారాండి" అంది" నేను కొంచంకోపంతోనే యిలాచదివి ఊరకున్నా. "మొన్నరాత్రి నాభార్య ప్రసవమయింది మగపిల్లవాడు పుట్టి మనుష్యులను దుఃఖసముద్రమునముంచి పోయినాడు ఇట్లు పినతండ్రి

"ఏమిటీ యీమూడుపంక్తుల ఉత్తరాలు కొంపతీసేస్తున్నాయి. ఎలాగ యీ నాబట్టలు, పరుపు, మంచం తడపాలా అని అనుకుంటూ ఆలోచిస్తూన్నా ! నాభార్య" అయ్యో ! పాపం ! ఒక్కబిడ్డైన నాబ్రతకడం లేదండి వాళ్ళకు ! అయినాగానీనే నొక్కమాట చెప్తానండి. ఎవరైనా పెట్టిపుట్టాలండి. డబ్బుంది యేలాభం" అంటూ యేదో పురాణం సాగిస్తుంది. నాకు వళ్ళుమండుతున్నది "ఊరుకుండూ" అన్నా "ఏమిటండీమీరు అయినదానికి కాని

దానికేమి" అంది 'అవునుమరి ఇల్లుకాలి ఒకడేడిస్తే ఒళ్లుకాలి మరొకడేడిశాట్ట అన్నట్టుంది నావ్యాపారం. యీవేళ నేను విస్త్రీమడత ఇంకాచాకిలిబట్టలు తేలేదు. ఎలాగచావడం"అంటూ పైనన్నముక్కకు నవ్వొచ్చుటచే పకాలున నవ్వేశాను "ఏమిటండిమీరు...దరిద్రం...బట్టలు లేకపోతే మాత్రం తప్పుతుందేమిటి?" పోనీ మా అమ్మన్మ 'మూడ్డంలేదుకా నేను రేపు స్నానంచేసేటప్పుడు యీ అశుభ వార్త చెప్పిందుగాని లే" అన్నాను. "చాల్లెండి ! యిప్పుడు బట్టలుతడపక పోతే అన్నీముట్టుకోరూ? అసలేయింకా బ్రహ్మచారులలో లెక్కైనవారు" అంది "మరేంఫరవా లేదు" అని అంటూ దాన్ని యేడిపించడానికని "యిదిగో ! యీపట్టె ముట్టుకుంటున్నాను చూసుకో" దానిచెక్కిలిపై ఒక చిన్న వేలకాయ తగిలించెను. "అయ్యో యిదేం పాపమండీ నన్ను కూడామైలపర్చేరే! అస్తమానూ వేళాకోళమే! దానికో Limti యుండాలి" అంటూ !

* * *

కమలం గబగబా వెళ్ళి యీవిషయం కొంప మునిగిపోయేటట్లు మా అమ్మమ్మతో చెప్పింది కాబోసు ఆవిడ రంకె వేసుకుంటూ వచ్చి యిలా ప్రారంభించింది.

"ఏమిరా ! అదేంపోయకాలమురా ! అమ్మం చాలన్నీ ముట్టుకొన్నావుట దీన్ని మైలపరిచావుట ! బట్టలు తడద్దుపోట్రా !"

"తడుపుకొను"

"యింకెప్పుడు తడుపూ? మరవన్నీ ముట్టుకుంటా వెందుకూ?" కోతిలా!"

"ఎవరుముట్టుకున్నారు?"

"ఎవరా? ఎవరన్నవారే?"

"నేను ముట్టుకోలేదు మా ఆవిడేముట్టుకొంది

"దానికేంగాని దాన్నెందుకు ముట్టుకొన్నావు?"

"నేముట్టుకోలేదు. నాచేతిలోంచి ఉత్తరం లాగేటప్పుడు తగిలిందిచెయ్యి!"

"అవునుటే మరలా చెప్పేవేం? మీ ఆయన ముట్టుకొన్నాడనీ!"

చాలు చాల్లెండి ! ఎవరేనావింటే నవ్వి పోగలరు! నేనాముట్టుకుంటా? ఏమబద్ధాలమ్మ?

"ఎవరుముట్టుకుంటే నేటి? ఎవరోకరు ముట్టుకున్నారా? ఛే! ఛీ! అంతా మాలకూడూ మంగలికూడూ రామ రామరామ. ఒక్క అర గంటసేపు రామా ! కృష్ణా ! అను కొందామను కోవడానికే నాల్లేను ఏదోతరంగా లొచ్చిపడుతూంటాయి ! మరిలేవరా ! స్నాంచెయ్యి !బరివేళకూడా అవుతూంటాయును ! "

'ఇప్పుడు నేచెయ్యలేను బాబా మూయస్నానాలు! అసలేరొంపగాకుండాఉంది! సాయంత్రమొచ్చేక వేన్నీలతో తగులడతానులే !"

"యీలోపల యివన్నీ ముట్టుకొని తగలెయ్యడానికానీమొత్తు!"

"అచ్చే! బర్లోకిపోతూంటే ఒకపావుగంటడీ!"

"మీరిష్టమొచ్చినట్లేడవండి నాకేం నారాయణ! నారాయణా అంటూలేచిపోయింది.

'అమ్మయ్య బ్రతికేమబాబూ అనుకుంటూ' నేను "కమలాన్నలా చూకు ! అంతలోనే చెప్పేయ్యాలిటే"?

"అవును మరి అస్తమానూ వేళాకోళమూ?"

"యింకో అరగంటున్నైయుంది కలం తెచ్చి యియ్య మీఅమ్మకిచ్చి వ్రాసుకుంటాను "నీవు న్యాయమా" అంటూ"

౨

మాకమలం కలంతెచ్చి యిచ్చింది పాపం! వ్రాయడం మొదలెట్టేను. నాదగ్గరే నాకమలం కూర్చుని ఒకచెయ్యి నాభుజము మీద ఆని, ఆతురతతో తొంగి తొంగి చూస్తూంది నే వ్రాసేది. యిప్పటివర్కు జరిగింది వ్రాసేను కలంకి సడెన్‌గా బ్రేక్ పడ్డట్టుయుంది. బ్రేకుపడదూ! దానికేస్తానికూడా కొంకోశాన్నైనా ఒకిజ నాలికే యేడిస్తేకదూ! నాకు మరి ఆలోచన తట్టలేదు. మళ్ళీ హాస్కెద్దామని యిలా ప్రారంభించేను.

"కమలా యిలాచూడు...యీమూడుపంక్తులుత్తరాలు కొంపలు తీస్తున్నాయిసుమీ ?"

"ఇది మరీబాగుంది...అయితే యేంచెయ్యమంటారు ?"

"అయ్యబాబూ! మొదుకే అంతకోపం! నీకు ముక్కునుంటుందే ?"

"అవునుమరి రెండుబట్టలు తడపడానికి యింత రాద్ధాంత సిద్ధాంతమా ?"

"రెండు బట్టలేమిటి అవిమాత్రం మొదుకు తడపాలంటాను"

"అయితే మీ యిష్టం. యేంచెయ్యమంటారు ?

"చెప్తావిను. ఇప్పుడు నేను వ్రాస్తూండే వ్యాసమే! పత్రికవాళ్లు వేసుకొంటే మన బంధువులు అందరూ చూస్తారా ?"

"అవును చూస్తే! చూస్తారనుకోండి వాళ్లకేమి పలుకుతుంది ?"

"పలుకుతుందని కాదు! చూడాల నే! చూస్తేనేను యీపత్రిక ద్వారా వాళ్ళకో విషయం చెప్దామనుకొంటున్నాను."

"ఏమిటి బాబూ అది ?"

"వినుమరి అలా మధ్య మధ్య పానకంలో పుడకలా అడక్కు! కడతేరా విన్నాక అప్పుడు ఏమైనా సందేహాలుంటే అడుగు! ఏదైనా శుభలేఖ మనకొచ్చిందనుకో అది "శుభలేఖ" అని యెలా తెలుసుకోగల్గుతున్నాం ?"

"దాని మీద నాల్గుమూలల్నీ పసుపుబొట్లు నిచూచి"

"క్వైట్ రైట్. ఆలాచెప్పాలి సమాధానం అప్పుడా! మరి! ఆశుభలేఖ చూడకుండానే ఆ నాల్గుమూలల్నీ ఉన్న పసుపుబొట్లను ఆధారంగా చేసుకొని అది "శుభలేఖ" అని తెలుసుకొనగల్గుతున్నాం! అంతేనా !"

"అంతే"

"బస్! బాగుంది! మరి! అయితే యీ మూడుపంక్తుల ఉత్తరాల్కికూడా (చావు వుత్తరాలు) ఒక ట్రేడుమార్కులాగ నాల్గుమూలల్నీ ఏదో మసో, బూడిదో రంగుపూస్తే మలాంటివాళ్లు ఆవుత్తరం పోష్టుమాన్ చేతిలో యుండగానే ఆవుత్తరం నాల్గుమూలల్నీ వున్న రంగును ఆధారంగా చేసుకొని యీ విస్త్రీసుడతలు విడిచి, ఆంగో(త్రు)గుడ్డతో, అవుత్తరం తీసుకోచ్చు. అందువలన మన బంధువులకు యీ పత్రిక ద్వారా"

"ఏడిసినట్టే యుంది!...యిదేనేమిటి మీ బంధువులకు యీ పత్రిక ద్వారా యిచ్చే కాషన్"

“అవును. దీనిలో క్రిటిసిజమ్ (ఆక్షేపణ) యేముంది ?”

“క్రిటిసిజమ్ అ వినండి మరయితే ! మీ స్నేహితులందరు మీ మతం కనిపెట్టి మీరాసు వ్రాసే ప్రతీ వుత్తరంలోనూ యిలా మసిబొట్లు పెట్టి పంపిస్తే “యీాదురో ! దేముడా !” అంటూ అనుకొంటారా ! పాపం ! ఖర్మం !!”

“అవును మరి ! చస్తున్నాం. మూడుపంక్తుల ఉత్తరానికి కూడా ఐడింటిఫికేషన్ ఉండక పోతే ఎలాగు ?”

---

# హృదయ వేదన!

మంత్రిప్రగడ సుబ్బారావు యలమంచిలి

ఆపూలచిఱు మొక్క
నేపుణ్యకాలాన్నో
నాటినాడంతండు
నవ్యవనవాటిలో ?
ఎదిగిందిచిఱుమొగ్గ
లేసింది; వికసించి
దారిఁ బోయేవార్ని
జీరెక్కరించింది ?
మొక్క నాటినవాఁడు మురిసిపోయాఁడు;
వెక్కరింపులవారు! విసికిపోయేరు;
చుక్కల్లోదూరాన్న
చూస్తున్నచందురుఁడు
చల్లఁగానా మొక్క
చర్యఁగై కొన్నాఁడు
పిల్లతెమ్మెర కాఁడు
వల్లకుంటాడ ?
చల్లగానానాపూల
సరసఁజేసేఁడు?

సౌరభమువీల్చేసి
సారసహాయుఁజేసి
చల్లగానింకొక్క
సరస కేఁ గేఁడు!
పెనుభూతమగుగాలి
పెద్దగా రేగింది!
పూల మొక్కను నేలపాలుఁ జేసింది?
ధూళిలో లీనమై
గాలిలోఁగలసింది
మాయమైపోయింది.
మాయపూలా మొక్క,
ఎంతోవిలపించేఁడు
ఎంతోపలవించేఁడు
ఆతేఁ గాఁడుల మొక్క
నపుఁడు నాటినవాఁడు!
మొక్కనాటినవాఁడు
మొరపెట్టేఁడు
దారిఁబోయెవారు
పూరకున్నారు?